తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | శనివారం | 05 - 09 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజిలు : 1

## యూత్ కాంగ్రెస్..

# మోత్కూరు మున్సిపల్ అధ్యక్షునిగా మధు యాదవ్

## నియామకపత్రం అందజేసిన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి



**ప్రజావారధి/మోత్కూరు**

యూత్ కాంగ్రెస్ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షునిగా మున్సిపల్ కేంద్రానికి చెందిన అవిశెట్టి మధు యాదవ్ నియమితుల య్యారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ ఆదేశాల మేరకు మధు యాదవ్‌ను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్, మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్ యాదవ్ విలేకరులకు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో శుక్రవారం కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా



మున్సిపాలిటీ అధ్యక్షుడు అధ్యక్షుడు మధు మాట్లాడుతూ తన నియామకం కోసం సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించడంతో పాటు పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణనాగేష్, కురుమిళ్ల ప్రమీలరాములు, మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమిరుద్దీన్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష్, నాయకులు తండ సత్తయ్య, దుర్గయ్య, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట్ల శ్రీను, బీసు రాహుల్, బుశిపాక నరేష్, బొల్లెపల్లి శ్రావణ్, ఎడ్ల రఘు, సాయి, అన్నెపు గోపి, కొలిపాక ఉపేందర్, అన్నెపు సురేష్, బుర్ర శ్యాంప్రసాద్, ఇక్కిరి నాగరాజు, వెంకటేష్, ఉదయ్, వెంకటేష్, బుగ్గరాములు, శివ, మత్స్యగిరి, రమేష్, అఖిల్, కార్తీక్, సాయి హర్షిత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
శనివారం
జనరల్ న్యూస్
05 - 09 - 2026




# మోత్కూరులో యాదవ సంఘం ఆధ్వర్యంలో..

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజావారధి/మోత్కూరు

శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేయగా యువకులు, చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు. ఆనందోత్సాహాలతో ఉట్టి కొట్టి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు పురుగుల మల్లయ్య, సంఘం నాయకులు జంగ శ్రీను, పురుగుల వెంకన్న, జంగ వెంకట నర్సయ్య, మద్రి వెంకన్న, పురుగుల రాములు, జంగ నర్సయ్య, జంగ సతీష్, అవిశెట్టి స్వామి, అవిశెట్టి రాజాలు, వడకాల యాదగిరి, పురుగుల రమేష్, పురుగుల శ్రీను, వడకాల కిషన్, అవిశెట్టి వెంకన్న, అవిశెట్టి ముత్యం, నల్ల పక్కిర్, పురుగుల మారయ్య, అవిశెట్టి రాములు, జంగ రామలింగం, అవిశెట్టి చంద్రయ్య, అవిశెట్టి రామలింగం, జంగ శివ, పురుగుల కృష్ణ, పురుగుల గణేష్, పురుగులనవీన్, పురుగుల కిష్టయ్య, అవిశెట్టి పక్కిర్ తదితరులు పాల్గొన్నారు.